

పేదల భూములకు న్యాయపరమైన హక్కులు

నెల్లూరు :పేదల భూములకు న్యాయ పరమైన హక్కులు కల్పించ డానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం అమరావతి సచివాలయం నుండి రెవెన్యూ, భూముల రీ సర్వే,ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలు,తదితర అంశాలపై రాష్ట్ర రెవెన్యూ మంత్రి కలెక్టర్ ఒ ఆనంద్‌తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో రెవెన్యూ అంశాలపై ముఖ్య మంత్రి ప్రత్యేక దష్టి పెట్టారన్నారు. గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థతను నిర్వీర్యం చేసిందన్నారు. రాష్ట్రంలో భూముల రీ సర్వే నూరు శాతం పూర్తి చేయాలన్నారు. రాష్ట్రంలో ఫ్రీ హెూల్డ్ ల్యాండ్స్ వేరఫికేషన్ పూర్తి చేయాలన్నారు. రాష్ట్రంలో రెవెన్యూ అంశాలు అసైన్డ్ భూములు, ఇనాము భూములు, డాట్ డ్ ల్యాండ్స్ సమస్యలు పరిష్కరించడానికి 6 జిల్లాలను పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఎంపిక చేయడం జరిగిందని ఆయన చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో నెల్లూరు నుంచి కలెక్టర్ ఓ.ఆనంద్, జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. లవన్న పాల్గొన్నారు.

జిల్లాకు 182 మద్యం షాపులు కేటాయింపు

11న వేలం పాట - 9వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-నెల్లూరు

ఈ నెల 11వ తేదీన రిటైల్ మద్యం వ్యాపారం చేసుకొనేందుకు వేలం పాటలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఎక్సైజ్ శాఖ మంగళవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. జిల్లాలో మొత్తం 182 రిటైల్ షాపులు ఏర్పాటుకు ప్రభుత్వం అంగీకరించింది. టిడిపి ప్రభుత్వ పాలనలో నూతన మద్యం విధానాన్ని అమలు చేసేందుకు నిర్ణయం తీసుకుంది. ఈ ఏడాది ఆక్టోబరు 12వతేది నుంచి 2026 సెప్టెంబరు 30వ తేది వరకు ఈ నూతన మద్యం పాలసీకి రెండేళ్ల కాలపరిమితిని నిర్ణయించింది. జిల్లాలో రిటైల్ మద్యం వ్యాపారం చేసుకొనేందుకు 182 మద్యం దుకాణాలను ఏర్పాటు చేసుకొనేందుకు లైసెన్సులను జిల్లా ఎక్స్‌సైజ్ అధికారులు కేటాయించనున్నన్నారు. ఒకే వ్యక్తి ఎన్ని రిటైల్ దుకాణాల కోసమైన దరఖాస్తులు చేసుకొనే విధంగా ప్రభుత్వం వెసులుబటు కల్పించింది. ఆశావహులు రిటైల్ మద్యం వ్యాపారం చేసేందుకు లైసెన్స్ కోసం దరఖాస్తులు ఆన్‌లైన్ ద్వారా కాని, ఆఫ్‌లైన్ ద్వారా కాని మంగళవారం నుంచి ఈ నెల 9వ తేదిలోగా జిల్లా ఎక్స్‌సైజ్ శాఖ కార్యాలయ అధికారులకు అందజేయవచ్చు. ఒకొక్క రిటైల్ దుకాణం కోసం రూ.2 లక్షలు డిడి రూపంలో చెల్లించాల్సి ఉంటుంది. ఈ నగదు తిరిగి చెల్లించేది ఉండదన్నారు. రిటైల్ దుకాణానికి లైసెన్స్ మంజూరు చేసే సమయంలో ఆ ప్రాంతంలోని జనాభా

ప్రతిపదికన లైసెన్స్ ఫీజు నిర్ణయించవచ్చుని అధికారులు తెలిపారు.

దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం

గాను నూతన ఎక్సైజ్ పాలసీ అమలులో భాగంగా 2024-26 కాలానికి జిల్లాకు 182 రిటైల్ లిక్కర్ షాపులు కేటాయించినట్లు జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ అధికారి ఎ శ్రీనివాసులు నాయుడు పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ప్రత్యేక గెజిట్ నోటిఫికేషన్ ద్వారా జిల్లాకు 182 రిటైల్ లిక్కర్ షాపులు మంజూరు చేసిందన్నారు. అక్టోబర్ 1 నుంచి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైందని, ఔత్సాహిక వ్యాపారస్తులు రిటైల్ లిక్కర్ షాపులు కెఓసం అక్టోబర్ 9వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు ఆన్లైన్ లేదా ఆఫ్లైన్ విధానం ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని దరఖాస్తులు సమర్పించాలన్నారు. జిల్లాలోని నెల్లూరు -1, నెల్లూరు -2, కావలి, కోవూరు, బుచ్చిరెడ్డిపాలెం, ఇందుకూరుపేట, ఆత్మకూరు, పొదలకూరు, కందుకూరు తదితర ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్లలో దరఖాస్తులు అందించవచ్చునన్నారు. అక్టోబర్ 11వ తేదీ ఉదయం 8 గంటలకు నెల్లూరు నగరంలోని కస్తూర్బా కళాక్షేత్రంలో కలెక్టర్ సమక్షంలో డ్రా ద్వారా ఎంపిక చేస్తామన్నారు. అదే రోజున ఎంపికైన వారి జాబితా తెలియజేస్తామన్నారు. ఈ నెల 12 నుంచి 2026 సంవత్సరం సెప్టెంబర్ 30 వరకు లైసెన్స్ పొందినవారు అమ్మకాలు జరుపుకోవచ్చునని తెలిపారు.

మున్సిపల్ కార్మికులు, ఉద్యోగుల

సమస్యలు పరిష్కారించాల్సిందే..!

ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ డిమాండ్

ప్రజాశక్తి-నెల్లూరు :నగరపాలక సంస్థలో పనిచేసే కార్మికులు, ఉద్యోగుల సమస్యలను పరిష్క రించకుండా నగర అభివృద్ధిని ఆశించడం అవివేకమని ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం నగరపాలక సంస్థలో పనిచేస్తున్న కార్మికులు , ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరిం చాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయం ఎదుట నిరసన, ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నగర పాలక సంస్థలో ప్రజలకు మౌలిక సదుపాయాలైన మంచినీటి సరఫరా పారిశుధ్యం డ్రైనేజీ వీధిలైట్లు మొదలైన సౌకర్యాలు అందించడంలో కార్మికులు, ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. అటువంటి కార్మికులు,ఉద్యోగులు సమస్యలు ఎదుర్కొంటూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రన్నారు. చాలీచాలని జీతాలు,అప్పులతో పస్తులు గడుపుతున్నారన్నారు. ప్రభుత్వ బ్యాంకుల నుండి కార్మికులకు రుణాలు ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల జీతాలలో ఈఎస్ఐ పేరుతో వైద్య సదుపాయం సంబంధిత బెనిఫిట్స్ అందించడానికి

కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు, కార్మికులు

వేతనం నుంచి నగదు జమ చేసుకుంటున్నారన్నారు. వాస్తవానికి ఈఎస్ఐ ద్వారా కార్పోరేషన్‌లో పనిచేస్తున్న కార్మికులకు, ఉద్యోగులు అనారోగ్యానికి గురైన సమయంలో కనీసం ఒక్క పారాసెటమాల్ టాబ్లెట్ కూడా అందకపోవడం విచారకరమన్నారు. కార్మికుల నుంచి లక్షలాధి రూపాయలు ఇఎస్ఐ పేరుతో నగదు వసూళ్ల చేస్తున్నా వారికి ఎటువంటి వైద్యసేవలందించకుండా ప్రభుత్వ అధికారులు చోద్యం చూస్తున్నారన్నారు. పెరిగిన నగర జనాభా , విస్తీర్ణానికి అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచకపోవడంతో పని భారం పెరిగిందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు కార్మికులకు వర్తించడం లేదని అన్నారు. ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. విజయవాడలో పనిచేసే సమయంలో కొంత మంది కార్మికులు తీవ్ర అనారోగ్యానికి గురై అయ్యారని, మరి కొంత మంది పడిపోయి గాయాపడ్డారని, వారికి వైద్యసేవలం దించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. తక్షణమే అధికారులు స్పందించి ఈ సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆందోళన ఉదతం చేస్తామని హెచ్చరించారు. ఐద్వా నగర కార్యదర్శి కత్తి పద్మ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కిన్నెర కుమార్, కొండమ్మ, సునీల్ , దేశమూర్తి, అశోక్, ఎం శ్రీనివాసులు, లోకేష్, కామాక్షమ్మ, భాగ్యమ్మ వజ్రమ్మ, మనోజ్,శివ,షఫీ, మారుతి,బాలు, ముని మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు వంద రోజుల కానుక

విద్యుత్ ఛార్జీలతో రూ.8,100 కోట్ల మేర భారం - మాజీ మంత్రి 'కాకాణి' విమర్శ

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సిఎం చంద్రబాబునాయుడు విద్యుత్‌ఛార్జీలు పెంచి ప్రజలను మోసం చేయడానికి సిద్ధమయ్యారని వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి విమర్శించారు. మంగళవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒక్క రూపాయి కూడా ఛార్జీలు పెంచకుండా నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యమని ఎన్నికల ముందు ప్రచారం చేసిన సిఎం చంద్రబాబు అధికారంలోకి రాగానే బాదుడు కార్యక్రమం మొదలు పెట్టారన్నారు. . విద్యుత్ ఛార్జీలు పెంచబోమని, ట్రూఅప్ ఛార్జీలు కూడా ఎత్తేస్తామని నాడు బీరాలు పోయిన బాబు.. తాను ఏ హామీ ఇవ్వలేదంటూ ఇప్పుడు నిస్సిగ్గుగా బుకాయిస్తున్నారని వెల్లడించారు. 2014లో టీడీపీ ప్రభుత్వం ఏర్పడిన నాటికి డిస్కమ్‌లు రూ.4,315

మాజీ మంత్రి కాకాణి

కోట్ల నష్టాల్లో ఉంటే.. 2019 నాటికి అవి ఏకంగా రూ.20 వేల కోట్లకు చేరాయన్నారు. ఉచిత విద్యుత్‌కు సంబంధించి రూ.43,744 కోట్లు బకాయి పెట్టారని, వాటిని జగన్ ప్రభుత్వం చెల్లించిందని వివరించారు.

కన్నబిడ్డపై

తండ్రి అఘాయిత్యం

కేసు నమోదు, అరెస్ట్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

మద్యం మత్తులో కన్నకూతురుపై ఓ తండ్రి లైంగిక దాడికి పాల్పడిన సంఘటన నెల్లూరుజిల్లా అల్లూరు మండలం, నార్త్ మోపూరు గ్రామంలో సోమవారం రాత్రి జరిగింది. ఇందుకు సంబంధి ంచిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన గోడ వెంకటర మణయ్యకు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. సోమవారం రాత్రి పూటుగా మద్యం సేవించి వచ్చిన ఆయన రాత్రి 10 గంటల తరువాత ఇంట్లో ఉన్న చిన్న కూమార్తెను బయటకు పంపారు. 12 సంవత్సరాల పెద్ద కుమార్తె పాఠశాలకు సరిగా వెళ్లకపోవడంతో భయపెడుతున్నట్లు నటించారు. ఇంటి బయట తల్లి ఉంది. కొద్ది సేపు లైట్ ఆపుతూ , అరుపులు కేకలేస్తూ భయపడుతున్నట్లు చేశారు. రాత్రి 12 గంటల వరకు పలుమార్లు బాలికపై లైంగిక దాడికి పాల్పడినట్లు తెలిసింది. . తల్లికి అనుమానం వచ్చి కుమార్తెను నిలదీయడంతో తనపై జరిగిన అఘాయిత్యం గురించి చెప్పి కన్నీరుమున్నీరైంది,.వెంటనే అమె పోలీసులకు ఫోన్ చేసింది. పోలీసులకు విషయం తెలపడంతో పోలీసులు ఫోక్సో కేసు నమోదు చేశారు. వెంకటరమణయ్యను అరెస్ట్ చేశారు. కేసు నమోదు చేశారు.

నిధులు సద్వినియోగం చేసుకోవాలి : ఇంటూరి

ప్రజాశక్తి-కందుకూరు : నియోజకవర్గంలోని ప్రంచాయతీలలో పారిశుధ్యం, స్వచ్ఛమైన తాగునీటి వసతి కల్పించడంతో పాటుగా వీధిలైట్ల నిర్వహణ కోసం ప్రభుత్వం విడుదల చేసిన నిధులను సక్రమంగా వినియోగించాల్సిన బాధ్యత సర్పంచులకు, కార్యదర్శులపై ఉందని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. ప్రజలు సౌకర్యార్థము గ్రామ పంచాయతీలలో నిర్వహించాల్సిన అభివద్ధి పనులకు ప్రభుత్వం ద్వారా విడుదల చేసిన నిధులు సక్రమంగా ఉపయోగించాల్సిన అవసరముందన్నారు.

విద్యుత్ శాఖ ఇఇగా నాగేశ్వరరావు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా (ఎస్‌పిడిసిఎల్) మల్లెల నాగేశ్వరావు మంగళవారం భాధ్యతలు తీసుకున్నారు. గతంలో ఒంగోలు ఎం అండ్‌వి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పని చేసి బదిలీలలో భాగంగా ఇక్కడికి వచ్చారు. గతములో పని చేసిన అత్తంటి వీరయ్య కనిగిరికి బదిలీ అయ్యారు.

రక్తదాతకు అభినందనలు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు కోటారెడ్డి వైద్యశాలలో చికిత్స పొందుతున్న రోగి పరిస్థితి విషమించడంతో వైద్యులు ఆమెకు ఎ పాజిటివ్ రక్తం అత్యవసరంగా ఎక్కించాలని సూచించారు. పొట్టి శ్రీరాములు బజారులో బియ్యం వ్యాపారం చేసే పచ్చిశెట్టి వరదరాజ తక్షణం స్పందించి ఆమెకు తన రక్తాన్ని ఇచ్చారు. మహిళ అవసరాన్ని అర్థం చేసుకుని వరదరాజ వెంటనే అత్యవసరంగా స్పందించి తన రక్త దానం తో ఆమె ప్రాణాలను కాపాడినందుకు పలువురు ప్రశంసించారు.

పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి -కందుకూరు :పట్టణంలోని వాసవి నగర్లో ప్రతినెలా సామాజిక పింఛన్ల పంపిణీలో కందుకూరు నియోజకవర్గ టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు మోదడుగు వెంకటేశ్వర్లు, పట్టణ టిడిపి కోశాధికారి కొత్తూరి సుధాకర్ రావు, టిడిపి నాయకులు కోటా కిషోర్, వేముల సుధాకర్ పాల్గొన్నారు. పందలపాడులో పింఛన్ల పంపిణీ జరిగింది. సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ ఆదిలక్ష్మి , అంగన్వాడీ వర్కర్ శశికళతో కలిసి పెన్షన్లు పంపిణీ చేసినట్లు నెల్లూరు పార్లమెంటు టిడిపిఅధికార ప్రతినిధి గోచిపాతల మోషే తెలిపారు.

ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలి

ప్రజాశక్తి - లింగసముద్రం :ఎస్.డి.ఎ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నెహ్రూ యువ కేంద్ర సహకారంతో లింగసముద్రంలోని కమ్మిశెట్టి రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛతహీ సేవ కార్యక్రమాన్ని ఫథ్స్ డైరెక్టర్ పి.వి.రమణయ్య మంగళవారం ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమ్మడిశెట్టి మాధవరావు మాట్లాడుతూ దేశమంతా ప్రభుత్వ కార్యాల యంలోనూ పాఠశాలలోనూ కాలేజీల లోనూ ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టి ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా చేయాలన్నారు. ఉపాధ్యాయులు ఎం.కొండయ్య మాట్లాడారు. ఎస్ డి ఏ సంస్థ డైరెక్టర్ పి.హాజరత్తయ్య మాట్లాడుతూ మొక్కలు నాటి పర్యావరణాని పరరిక్షిం చుకో వాలన్నారు. స్కూల్ నుండి బస్టాండ్ వరకుర్యాలీ జరిగింది. ఎం. కొండయ్య, కె.వెంకటేశ్వర్లు, సుదర్శన్ రావు,మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న హెచ్ఎం మాధవరావు

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కందుకూరు : దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ సిపిఐ (ఎం ఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా కందుకూరు బాలుర ఉన్నత పాఠశాలలో ఈనెల6 వ తేదీన ఐయఫ్‌టియు,పిడిఎస్‌యు ఆధ్వర్యంలో జరిగే రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎల్.రాజశేఖర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు కందుకూరు సిపిఐ కార్యాలయంలో మంగళవారం పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ మోహన్ ,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సి ఎస్ సాగర్,రిటైర్డ్ టీచర్ ఆర్,హరిబాబు ఉన్నారు.

జాతిపితకు నివాళి

ప్రజాశక్తి-కందుకూరు :పట్టణంలోని 20వ వార్డు యానాది పాలెం అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం ముందస్తు గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు.అంగన్‌వాడీ కార్యకర్త బల్లిపల్లి పద్మావతి గాంధీ తాత చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

జెవివి ఆధ్వర్యంలో..

చెకుముకి సైన్స్ సంబరాలు

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్ర వ్యాప్తంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞన కేంద్రంలో జన విజ్ఞాన వేదిక నగర కమిటీ ఆధ్వర్యంలో, అపోలో వైద్యశాల సమీపంలోని సైన్స్ స్కూల్ ఆవరణంలో రూరల్ కమిటీ ఆధ్వర్యంలో ఈ చెకుముఖి సంబరాలు నిర్వహించారు. టాలెంట్ టెస్టు పోటీలకు నగరంలోని 120 ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల నుంచి 8,9,10 తరగతి విద్యార్థులు హాజరయ్యారు. రూరల్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలకు రూరల్ ప్రాంతంలోని ఆరు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 8,9,10 తరగతులకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. నగర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టరు దయాకర్, ప్రధానోపాధ్యాయుడు విజయ్‌ప్రకాష్, డాక్టర్ లహరి హాజరయ్యారు. ఈ రూరల్ కమిటీ నిర్వహించిన కార్యక్రమానికి ఉపాధ్యాయులు కామయ్య పాల్గొన్నారు. నగర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న డాక్టరు రామచంద్రారెడ్డి ప్రజా వైద్యశాల వైద్యులు డాక్టరు శ్రీనునాయక్ ప్రపంచ హృదయ దినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్థులకు

మాట్లాడుతున్న డాక్టర్ శ్రీను నాయక్

పోటీలకు హాజరైన విద్యార్థులు

వివరించారు. ముందుగా మ్యాజిక్ షోను నిర్వహించి విద్యార్థులను అలరింప చేశారు. అనంతరం నిర్వహించిన చెకుముకి పోటీలకు జనవిజ్ఞాన వేదిక నగర అధ్యక్షులు ఎవి విజయకుమార్, సిహెచ్ కృష్ణ, విద్యాచరణ్, నగర కమిటీ సభ్యులు పర్యవ్యేక్షించారు. రూరల్ నియో జకవర్గ పరిధిలో నిర్వహించిన చెకుముకి పోటీల పర్యవేక్షకులుగా ఉపాధ్యాయులు కామయ్య, సూర్యప్రకాష్, చంద్రమోహన్, గంగాధర్ వ్యవహరించారు.

రూరల్ కమిటీ ఆధ్వర్యంలో..

లింగసముద్రంలో..

ప్రజాశక్తి - లింగసముద్రం : జ న విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక కంమిశెట్టి రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలను నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమ్మడిశెట్టి మాధవరావు మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక ప్రజల్లో మూఢనమ్మకాలను పారద్రోలి విజ్ఞానాన్ని అందించేందుకు తోడ్పడుతుందన్నారు. ఈపోటీల్లో ప్రభుత్వ పాఠశాల తరపున కమ్మిశెట్టి రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సుష్మ,లాస్య,అంజన ప్రైవేట్ పాఠశాల తరపున శ్రీ సాయి శ్రీనివాస హై స్కూల్ విద్యార్థులు అజయ్ కుమార్,మోక్షిత, అహల్య గెలుపొందారు. గెలుపొందిన విద్యార్థులు అక్టోబర్ 27న జిల్లా కేంద్రంలో జరిగే చెకుముకి పోటీలలో పాల్గొం టారని జనవిజ్ఞాన వేదిక సీనియర్ నాయకులు ఎం కొండయ్య చెప్పారు. జనవిజ్ఞాన వేదిక మండల అధ్యక్షులు మహేంద్ర, కే.ప్రభాకర్, ఏ.నారాయణ, కే.వెంకటేశ్వర్లు, ఎం. సుధాకర్,డి. మధు, కోటేశ్వరరావు,బి.వీరేంద్ర కోటయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుడ్లూరు : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గుడ్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన చెకుముకి టాలెంట్ టెస్ట్ లో ప్రథమ స్థానంలో నిలిచిన గుడ్లూరు మండలం బసిరెడ్డి పాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 8, 9 ,10 వ తరగతికి విద్యార్థులు తేజస్విని ,గీత ,హాసిని, గుడ్లూరు శ్రీ చైతన్య పాఠశాలలో చదువుతున్న రేణుక ,వినయ్, రిషిత మొదటి రెండు మూడు స్థానాల్లో ఎంపిక కావడంతో విజేతలకి ప్రశంసా పత్రాలు బహుమతులు అందజేశారు.

కాలువ పూడిక తీత పనులు చేపట్టాలి

ప్రజాశక్తి - లింగసముద్రం :రాళ్లపాడు ప్రాజెక్టును ఆధారంగా చేసుకొని పనిచేస్తున్న మూడు భారీ రక్షిత మంచినీటి పథకాల ద్వారా ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని. కందుకూరు మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం చెప్పారు. మంగళవారం రాళ్లపాడు పరిరక్షణ కమిటీ అధ్యక్షులు కాకుమాను మాధవరావు, కమ్యూనిస్టు నాయకులు దామ వెంకయ్య మరి కొంతమందితో కలిసి డాక్టర్ శివరాం రాళ్లపాడు ప్రాజెక్ట కుడి,ఎడమ కాలువలను పరిశీలించారు. రాళ్లపాడు ప్రాజెక్ట నీటిమట్టాన్ని పరిశీలించారు. శివరాం విలేకరులతో మాట్లాడుతూ వెంటనే కాలువ మరమ్మతు పనులు చేయించా లన్నారు. రాళ్లపాడు ప్రాజెక్టుకు సోమశిల జలాలను పూర్తిస్థాయిలో తీసుకొచ్చేవిధంగా కందుకూరు, ఉదయగిరి శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కాకర్ల సురేష్ కషి చేయాల న్నారు..అనంతరం ప్రాజెక్ట్ అధికారులతో మాట్లాడి పలు అంశాల గురించి చర్చిం చారు.. రాళ్లపాడు పరిరక్షణ కమిటీ సభ్యులు పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు

మాట్లాడుతున్న మాజీ ఎంఎల్ఎ దివి శివరాం

నోట్ పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు :చేయి చేయి కలుపుదాం.. ఆపదలో ఉన్న వారిని ఆదుకుందాం.. అనే నినాదంతో మేక్ ఏ చేంజ్ సొసైటీ కందుకూరు వారి సహకారంతో మంగళవారం కందుకూరు మండలం మాల్యాద్రి కాలనీలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు, నోటు పుస్తకములు పంపిణీ చేసింది. మాచవరం వై.కాలనీ లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు, వాటర్ బాటిల్స్, గడి యారం అందజేశారు. ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు మాట్లాడారు.. శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ రవ్వా శ్రీనివాసులు, చీదెళ్ళకష్ణ ,మేక్ ఏ చేంజ్ సొసైటీ ఫౌండర్ పి.గౌతమ్ శివ తేజ ఉన్నారు.

పారిశుధ్య పనులు పరిశీలన

ప్రజాశక్తి-కందుకూరు :పురపాలక సంఘం కమిషనర్ కె అనూష ఆదేశాల మేరకు మంగళవారం పట్టణంలోని వీధుల్లో ఉన్నటువంటి డ్రైన్లలో యాంటీ లార్వేల్ స్ప్రేయింగ్, ప్రశాంతి కాలనీ, గోకరాజుపాలెం, కుమ్మరిపాలెం, మొదలైన ఏరియాలో పారిశుధ్య పనులు చేపట్టారు. వాటిని కమిషనర్ పరిశీలించారు.

నేడు రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-కందుకూరు :మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా పొట్టి శ్రీరాములు బజారు నేడు ఉదయం 10-గంగలకు రక్తదాన దాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. తలసేమియా బాధిత చిన్న పిల్లల కోసం ఏర్పాటు చేస్తున్న ఈ రక్త దాన శిబిరం లో యువకులు పాల్గొని తమ రక్త దానం తో తలసేమియా బాధిత చిన్నారులను ఆదుకోవాలని కోరారు.

ఖాళీ ప్లాట్ల యజమానులకు నోటీసులు

ప్రజాశక్తి-నెల్లూరు :నగర పాలక సంస్థ పరిధిలోని ఖాళీ స్థలాలను గుర్తించి వాటిని పరిశుభ్రంగా ఉంచుకునేలా వాటి యజమానులకు నోటీసులు జారీ చేయాలని కమిషనర్ సూర్యతేజ అధికారులను ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక రైల్వే ఫీడర్స్ రోడ్డు, రంగనాయకులపేట, మూలాపేట గణేష్ ఘాట్, హరనాధపురం తదితర ప్రాంతాల్లో కమిషనర్ మంగళవారం పర్యటించారు..49 వ డివిజనులో వద్దులు, వితంతువులకు సామాజిక భరోసా పెన్షన్లను కమిషనర్ అందజేశారు. నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య ఉన్నారు.

పలుచోట్ల 'పొలం పిలుస్తోంది'..!

ప్రజాశక్తి వలేటివారిపాలెం:మండలంలోని సింగమనేనిపల్లి , నేకునంపురం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి ఎం హేమంత్, భరత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సింగమనేని పల్లి సర్పంచ్ అత్తోటి అంజమ్మ పాల్గొన్నారు. వ్యవసయాధికారి మాట్లాడారు.

ఉలవపాడు : పొలం పిలుస్తంది. కార్యక్రమంలో భాగంగా మంగళవారం వీరేపల్లి, గ్రామాల్లో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారిని తిరుమల జ్యోతి మాట్లాడారు. మండల ఉద్యాన శాఖ అధికారిని జ్యోతి వీరేపల్లి సర్పంచ్ కాకర్లపూడి వెంకట సుధారాణి రైతులు తదితరులు పాల్గొన్నారు

ప్రజాశక్తి-కందుకూరు : మండలంలోని మోపాడు, మాచవరం నగ్రామాల్లో మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో పొలం పిలుస్తోందినిర్వహించారు.వి రాము, సంచాలకులు పి.అనసూయ, కందుకూరు ఉద్యానవన శాఖ అధికారి పి బ్రహ్మ సాయి, మాచవరం పశు వైద్యాధికారి డాక్టర్ ఈ.చెన్నకేశవలు, .ప్రకతి వ్యవసాయ అధికారి వి ధనమ్మ మాట్లాడారు.

గృహ రుణాల మంజూరుపై చర్చ

ప్రజాశక్తి -నెల్లూరు : నగరపాలక సంస్థ పరిధిలోని సిటీ, రూరల్ కు సంబం ధించి గృహ రుణాలకు మంజూరుకు సంబంధించి బ్యాంకు అధికారులతో నగరపాలక సంస్థ కార్యాలయములోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మెప్మా సిబ్బంది, వివిధ బ్యాంకుల మేనేజర్లు తో బుధ వారం కమిషనర్ సమావేశం నిర్వ హించారు అదనపు కమిషనర్ శర్మద, మెప్మా పీడీ రవీంద్ర, హౌసింగ్ పీడీ వేణుగోపాల్, వివిధ బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-నెల్లూరు : పిహెచ్‌పి అసోసియేషన్ , రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో గాంధీ జయంతిని పురస్కరించుకుని కొండాయపాలెం ఎలిమెంటరీ పాఠశాల విద్యార్థులకు వక్తత్వ పోటీలను నిర్వహించారు. తొలుత మహాత్మ గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. వక్తృత్వ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. పాఠశాలకు నారాయణ డెంటల్ కాలేజ్ హెచ్ఓడి డాక్టర్ నటరాజన్, కన్నన్ కలర్ ప్రింటర్ బహూకరిం చారు. డా.కన్నన్, ప్రధానోపాధ్యాయుడు భాస్కరరావుమాట్లాడారు. పీ.హెచ్.పీ గౌరవాధ్యక్షుడు అనుముల జయప్రకాష్,రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్, పి.హెచ్.పి అసోసి యేషన్ సభ్యులు ఎస్.సుధాకర్ సింగ్, జి.సిసింద్రీ, బి.శంకర్రావు, స్టేట్ ఉమెన్ రైట్స్ జిల్లా అధ్యక్షురాలు పి.అపర్ణ ఉపాధ్యాయులు ఉన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-ఉలవపాడు : మండలంలోని కరేడు పాతాళం వెంకటసుబ్బయ్య శ్రేష్టి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అండర్ 19 పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పన్నూరు శ్రీనివాసులు తెలిపారు. . సోమవారం శింగరాయకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్లో జరిగిన అండర్ 19 ఉమ్మడి ప్రకాశం జిల్లా వాలీబాల్, కబడ్డీ ,టెన్నికాయిట్ జిల్లా జట్ల ఎంపిక పోటీలలో పాఠశాలకు చెందిన పదో తరగతి చదువుతున్న వి. భారతి, వి.మేఘన, కె సుష్మ వాలీబాల్ జట్టుకు, కె.నిరీష, వి.రోహిణి కబడ్డీ జట్టుకు 9వ తరగతి చదువుతున్న బి.నందిని టెన్నికాయిట్ జట్టుకు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ఓగుబోయిన శ్రీని వాసులు తెలిపారు. మంగళవారం పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ కోటంగారీ బాలేశ్వరరావు, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు రామిశెట్టి శ్రీనివాసరావు, స్టాఫ్ సెక్రెటరీ కె.కష్ణ, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది గ్రామస్తులు అభినందించారు.

విద్యుత్ షాక్‌తో గేదెలు మృతి

ప్రజాశక్తి-మర్రిపాడు : విద్యుత్ షాక్‌తో గేదెలు మృతి చెందిన సంఘటన పెగళ్లపాడులో చోటు చేసుకుంది. అదే గ్రామానికి చెందిన చెన్ను పిచ్చిరెడ్డికి చెందిన 4గేదెలు మేతకోసం సంతమూరు శ్రీనివాసులు రెడ్డి పొలంలోకి వెళ్లాయి. పొలంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ ఎర్త్ వైరుకు తగలటం వల్ల గేదెలు మృతి చెందాయి. మృతి చెందిన వాటిలో ఒక గేదె ఈ దూడకు జన్మనియ్యగా, మరో రెండు గేదెలు గర్భం దాల్చి ఉన్నాయని, మరొకటి చిన్నదని యజమాని తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ ఫెన్సింగ్ వేయకే ఈ ఘటన జరిగిందని రైతు తెలిపారు. నాలుగు గేదెలు విలువ దాదాపుగా రూ3.50లక్షలు ఉంటాయని బాధితుడు తెలియజేశారు. గేదెలు మృతి చెందడంతో తమ కుటుంబం జీవనోపాధి కోల్పోయామని ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సంఘటన స్థలానికి పరిశీలించి కేసు నమోదు చేశారు.

పాఠశాలలో ఎంఇఒ తనిఖీలు

ప్రజాశక్తి-ఉదయగిరి : ఎంపిపిఎస్ బిసి తెలుగు పాఠశాలను ఎంఇఒ-2 తోట శ్రీనివాసులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఇఒ విద్యార్థుల పఠన అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి రేపటి నుండి దసరా సెలవులున్న నేపథ్యంలో విద్యార్థులందరూ ఇంటి వద్దనే జాగ్రత్తగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి.నాగయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దాతల సహకారంతో అన్న క్యాంటీన్

ప్రజాశక్తి-వింజమూరు : మండలంలోని దాతల సహకారంతో అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని ఎంఎల్ఎ కాకర్ల సురేష్ అన్నారు. మంగళవారం మధ్యాహ్నం వింజమూరులో దాతల సహకారంతో అన్నా క్యాంటీన్ ప్రారంభించామన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా తమ కాకర్ల ట్రస్ట్ ద్వారా అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని ఇకనుండి మండల పరిధిలోని అన్ని గ్రామాలలో నుంచి దాతల సహకారంతో క్యాంటీన్ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. అందులో భాగంగానే 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు సాతకొండ గ్రామంలోని ప్రజల సహకారంతో ఈ నెలరోజుల పాటు అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ క్యాంటీన్‌లో ప్రజల భాగస్వామ్యం చేయాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం జరుపుతున్నామన్నారు. కావున మండల పరిధిలోని దాతలు ముందుకొచ్చి అన్న క్యాంటీన్ బాధ్యతలు తీసుకోవాలని ఆకలిగా ఉన్న వారికి అన్నం పెట్టాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు దొంతులు వెంకటేశ్వర్లు, సిహెచ్ వెంకటేశ్వర్లు, సుదర్శన్ రెడ్డి, వాగులకొండ కె.వి.ఆర్, టిడిపి సీనియర్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

'ఆర్ఎస్ఆర్'లో ఫ్రెషర్స్ డే

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కడనూతల గ్రామంలోని రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ డేను ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పివిఎస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ కె.రాజారెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఆర్ వి రమణారెడ్డి విచ్చేసి ఫ్రెషర్స్ డే ఉద్దేశ్యం గురించి విద్యార్థిని, విద్యార్థులకు తెలియజేశారన్నారు. కార్యక్రమంలో హెచ్ఒడి, హెచ్ఒడి డాక్టర్ లక్ష్మి, విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

'జెబి'లో ఓరియంటేషన్ ప్రోగ్రామ్

ప్రజాశక్తి-కావలి : జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో 2024-2025 విద్యా సంవత్సరానికి గాను ప్రథమ సంవత్సరంలో ప్రవేశం పొందిన విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రామ్ మంగళవారం కళాశాల ఆవరణలోని శకుంతల సెమినార్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.సుబ్రహ్మణ్యం నాయుడు అధ్యక్షత వహించి కళాశాల వివిధ విభాగాలు, ప్రయోగశాలలు, గ్రంథాలయం, క్రీడామైదానం, ఎన్.ఎస్.ఎస్, ఎన్.సి.సి మొదలగు సదుపాయాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు వివరించారు. స్వయం ఉపాధి కోర్సుల సంచాలకులు డాక్టర్ ఆర్.మాల్యాద్రి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కళాశాలలోని క్రీడా పరికరాలను ఉపయోగించుకొని మంచి క్రీడాకారులుగా తయారు కావాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

30వ వార్డులో గ్రామసభ

ప్రజాశక్తి-కావలి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశానుసారంగా ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి సూచనల మేరకు మంగళవారం 30వ వార్డు సచివాలయంలో వార్డ్ ఇన్‌ఛార్జ్ గాదంశెట్టి వేణుగోపాల్ "గ్రామసభ" నిర్వహించారు. ముందు చూపుతో స్వర్ణాంధ్ర -2024 బ్రోచర్లను విడుదల చేసి ప్రజలకు తెలిసే విధంగా తెలియపరుస్తున్నారు. కార్యక్రమంలో 30వ వార్డు జనసేన ఉపాధ్యక్షులు గాదంశెట్టి రవి, టిడిపి నాయకులు పెనుపవన్, రాజాసుబ్బారావు, వేముల శివ, తుమ్మలపెంట శీను, బెస్త ఇన్స్‌ట్యూట్ ప్రసాద్, గొల్ల పాపయ్య, కిరణ్, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల శ్రమదానం

ప్రజాశక్తి-కావలి : నెహ్రూ యువ కేంద్ర నెల్లూరు ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి ఆధర్వ పాఠశాల ఒట్టూరు ప్రసాదరావు మహిళా మండలి అధ్యక్షురాలు భారతీలి, రమేశ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ ఆలీం, గుడ్‌మెన్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సోమిశెట్టి బ్రహ్మయ్య సంయుక్త ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాన్ని తుమ్మలపెంట బీచ్‌లో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా యువజన అధికారి ఎ.మహేంద్ర రెడ్డి పాల్గొని మాట్లాడారు. స్వచ్ఛభారత్ మిషన్ ప్రారంభించి పదేళ్ల పూర్తైన సందర్భంగా దేశవ్యాప్తంగా స్వచ్ఛభారత్ దివస్‌ను చేస్తున్నారు.

ప్రజాశక్తి-కావలి : స్థానిక విట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత కార్యక్రమమైన "స్వచ్ఛత హీ సేవా" నిర్వహించారు. ఈ మేరకు విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.శేషయ్య, కళాశాల చైర్మన్ దొడ్ల విద్యాధర్ కుమార్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ ప్రత్యూష రెడ్డి, అకడమిక్ ఇన్‌ఛార్జి డి.శిరీష్ రెడ్డి, అధ్యాపక, ఇతర సిబ్బంది, కార్యక్రమాన్ని సక్సెస్‌ చేసిన ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మధుకర్ అభినందించారు.

డిప్యూటీ ఎఇ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని సోమశిల ప్రాజెక్ట్ సబ్ డివిజన్-2 డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్.సురేష్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీలో భాగంగా కలువాయి సబ్ డివిజన్-2లో విధులు నిర్వహిస్తూ సోమశిల సబ్ డివిజన్ -2కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్.సురేష్ సోమశిల ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బొమ్మిరెడ్డి దశరథరామిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ను గతంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ పనిచేసిన అంకయ్యారావు, సురేంద్రబాబు, ప్రస్తుతం సోమశిల ప్రాజెక్టులో విధులు నిర్వహిస్తున్న జెఇలు గురు ప్రసాద్, పెద్దిరాజు, హరి, ప్రాజెక్ట్ సిబ్బంది అభినందించారు.

వికాస్ హైస్కూల్లో ఎస్ఎల్ఇ ప్రదర్శన

ప్రజాశక్తి-అనంతసాగరం : మండల కేంద్రంలోని వికాస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో మంగళవారం ఎస్ఎల్ఇ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సబ్జెక్టుల్లోని ప్రాజెక్టులను స్కూలు విద్యార్థులు ప్రదర్శించారు. ఈ ప్రదర్శనను కెనరా బ్యాంక్ మేనేజర్ బితేష్ కుమార్, అనంతసాగరం ఎస్ఐ సూర్యప్రకాష్ రెడ్డి తిలకించారు. ఎస్ఐ సూర్యప్రకాశ్ రెడ్డిని వికాస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. పాఠశాల కరస్పాండెంట్ షేక్ ఖాజావలీ, డైరెక్టర్ షేక్.ఖాదర్ వలీ, హెచ్ఎం జి.ప్రసాద్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

హౌసింగ్ కాంప్లెక్స్ ప్రారంభం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : వేమిరెడ్డి ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో బుచ్చిరెడ్డిపాళెం శాఖా నగర్‌లో ఆల్ ఏజెస్ మనీషా ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన గృహ సముదాయాన్ని స్థానిక టిడిపి నాయకులు బచ్చా భాయ్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభోత్సవం చేశారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళి, నగర కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, అర్బన్, రూరల్ మండల అధ్యక్షులు ఎం వి శేషయ్య, బత్తల హరికృష్ణ, పద్మశాలీ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, తాళ్ల స్వామి, యువ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి, మాజీ చైర్మన్, కౌన్సిలర్లు శ్రీదేవి, కత్తి నాగరాజు, పరాస్ నరేన్, రాచూరి సత్యం, ప్రసాద్, రహమత్, నాయకులు సూరా శ్రీనివాసులు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి - నెల్లూరు : 23వ డివిజన్ సుందరయ్య నగర్ ఎబి శాఖ సిపిఎం కార్యదర్శిగా ఒంగోలు సుధీర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 23వ డివిజన్ స్థానిక సమస్యల పరిష్కారం కోసం ప్రతినిత్యం ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేయడానికి సిపిఎం తాము సిద్ధంగా ఉన్నామన్నారు. అర్హులైన వారందరికీ ఇళ్ల పట్టాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు అందేలా పోరాటం చేస్తామన్నారు. దోమల బెడదతో ప్రజలు విష జ్వరాల బారిన పడి ఆస్పత్రిలో అధిక మొత్తంలో డబ్బులు ఖర్చు పెడుతున్నారని వెంటనే దోమల నివారణకు పాలకులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేకపోతే సిపిఎం ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

పలుచోట్ల చెకుముకి టాలెంట్ టెస్ట్

ఆత్మకూరులో...

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్

విద్యార్థుల్లో సైన్స్‌పై ఆసక్తి పెంపొందించేందుకు వారిలో దాగివున్న సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి శాస్త్రీయ ఆలోచన, పరిశీలన, దృక్పథాన్ని పెంపొందించడానికి శాస్త్రవేత్తలుగా ఎదగడానికి సైన్స్ అధ్యయనాన్ని ప్రోత్సహించేందుకు ఈ చెకుముకి టాలెంట్ టెస్ట్‌ను జెవివి వారు నిర్వహించడం ఎంతో అభినందనీయమని బిఎస్ఆర్ హాస్పిటల్ అధినేత్రి డాక్టర్ షకీలా పేర్కొన్నారు. ఈ మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో ప్రథమ స్థానం పొందిన పాఠశాలలు అక్టోబర్ 27 తేదీన జరగనున్న జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలలో పాల్గొంటాయన్నారు. ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు డాక్టర్ బిఎస్ఆర్ హాస్పిటల్ అధినేత డాక్టర్ షకీలా వారి సొంత నిధులతో రూ.6వేల బహుమతులు అందజేశారు. జెవివి అధ్యక్ష కార్యదర్శులు మురళీకృష్ణ, మల్లికార్జున, జిల్లా ఉపాధ్యక్షులు హరికృష్ణ, రెడ్‌క్రాస్ అధ్యక్షులు సాదిక్ హుస్సేన్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్.సంధాని, పి.కిరణ్, ప్రజా గాయకుడు గద్దర్ బాబు, ఆనంద్, మేధా స్కూల్ కరస్పాండెంట్ సుబ్బయ్య, ప్రగతి స్కూల్ కరస్పాండెంట్ రామ్మోహన్ రెడ్డి, గాయత్రి స్కూల్ కరస్పాండెంట్ కోటేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దగదర్తిలో...

ప్రజాశక్తి-దగదర్తి : మండల పరిధిలోని చెకుముకి టాలెంట్ టెస్ట్‌ను జెవివి నాయకులు నూతనంగా నిర్మించిన జక్కా వెంకయ్య విజ్ఞాన కేంద్రంలో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో వెంగలపూడి గోపి, జన విజ్ఞాన వేదిక మండల కన్వీనర్ వంశీ, చరణ్, కరిముల్లా, ఉపాధ్యాయులు ఉస్మాన్ జనార్దన్, మధుసూదన్, మణి, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

కోవూరులో...

ప్రజాశక్తి-కోవూరు : విద్యార్థులు చిన్నప్పటి నుంచి ప్రశ్నించడం అలవర్చుకోవాలని జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు మాదాల రాము తెలిపారు. మండలంలోని 14 ప్రభుత్వ, ప్రయివేటు ఉన్నత పాఠశాలలకు చెందిన 42 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో ప్రభుత్వ విభాగంలో గుమ్మళ్లదిబ్బ జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ, కోవూరు జెబీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయ, వేగూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులు తృతీయ స్థానంలో నిలిచారు. ప్రయివేటు విభాగంలో రత్నం ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ, శ్రీచైతన్య ఆంగ్లమాధ్యమ పాఠశాల విద్యార్థులు, లిటిల్ ఫ్లవర్ ఆంగ్లమాధ్యమ ఉన్నత పాఠశాలలు ద్వితీయ స్థానం, నారాయణ ఆంగ్లమాధ్యమ ఉన్నత పాఠశాల విద్యార్థులు తృతీయ స్థానంలో నిలిచారు. విజేతలకు యుటిఎఫ్ మండల అధ్యక్షులు సృజనాప్రసాద్, జెవివి మండల ఉపాధ్యక్షు రాలు శ్రీశైలా, కోశాధికారి షేక్. రహంతుల్లా బహుమతులను ప్రదానం చేశారు. గ్రంథాలయ అధికారి సురేంద్రరెడ్డి, హనీష్, ఉపాధ్యాయులున్నారు.

కావలిలో..

ప్రజాశక్తి-కావలి : పట్టణంలోని రెడ్‌క్రాస్ భవనంలో మంగళవారం కావలి పట్టణ అధ్యక్షులు తోట.వెంకటేశ్వర్లు అధ్యక్షతన కావలి పట్టణ, కావలి రూరల్ మండలం చెకుముకి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన డాక్టర్ పి.శివప్రసాద్, డాక్టర్ ఆనంద్ కుమార్ ప్రశ్నాపత్రాలు, జె.వి.వి. పుస్తకాలు ఆవిష్కరించారు. డాక్టర్ పి.శివ ప్రసాద్ మాట్లాడారు. కావలి పట్టణ ప్రయివేట్ స్కూల్స్ తరపున 'ఓవెల్ మినర్వా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, నలంద టాలెంట్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్, గవర్నమెంట్ స్కూల్స్ తరపున 'కావలి జెడ్‌పి గర్ల్స్ హైస్కూల్, మండలం నుండి గౌరవరం జెడ్‌పి హైస్కూల్స్‌ను అక్టోబర్ 27వ తేదీన నెల్లూరులో జరగబోవు జిల్లా చెకుముకి టాలెంట్ టెస్ట్‌కు ఎంపికయ్యాయని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి. హరినాథ్, కోశాధికారి టి.సుబ్బ రామ శర్మ, ముఖ్య అతిథులు డాక్టర్ పి.శివ కుమార్, డాక్టర్ ఆనంద్ కుమార్, జెవివి జిల్లా కార్య దర్శి పాపిశెట్టి. జానకిరామ్, కావలి రూరల్ మండలం జె.వి.వి. అధ్యక్షులు పద్మనాభం, కావలి పట్టణ జె.వి.వి. ఉపాధ్యక్షులు కందికట్టు. నారాయణ, సి.కల్లయ్య, సంయుక్త కార్యదర్శులు సి.హెచ్. శారద, ఎస్.కె.ఖాదర్ భాషా, శ్రీకర్ల. వెంకయ్య, ఎపిజిబి రిటైర్డ్ రీజినల్ మేనేజర్ సి.వి.రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం జెడ్‌పి హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయులు బుజ్జయ్య జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ పరీక్షల్లో సంగం జెడ్‌పి హై స్కూల్‌కు చెందిన విద్యార్థులు మండల మొదటి స్థానంలో, మర్రిపాడు హైస్కూల్ విద్యార్థులు ద్వితీయ స్థానంలో, దువ్వూరు హైస్కూల్ విద్యార్థులు తృతీయ స్థానంలో నిలిచారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఇఒ జానకీరామ్ పాల్గొని టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వింజమూరు : వింజమూరు మండల స్థాయిలో మంగళవారం జరిగిన చెకుముకి టాలెంట్ టెస్టులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ పోటీలలో మండలంలోని కాటేపల్లి జెడ్‌పి హైస్కూల్ నుండి విద్యార్థులు వింజమూరులోని జెడ్‌పి బాలికల హై స్కూల్ విద్యార్థులు వింజమూరు జెడ్‌పి బాయ్స్ హైస్కూల్ విద్యార్థులు పోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీలలో మొదట బహుమతి వింజమూరు జెడ్‌పి బాయ్స్‌స్కూల్, జెడ్‌పి బాలికల పాఠశాల విద్యార్థులు రెండవ బహుమతులు అందుకున్నారు. కాటేపల్లి జెడ్‌పి హైస్కూల్ విద్యార్థులు మూడో బహుమతిని సాధించారు. గెలుపొందిన విద్యార్థులకు యుటిఎఫ్ నాయకులు జి కామాక్షయ్య బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక బాధ్యులు జి చెంచుల బాబు యాదవ్, జి కామాక్షయ్య, హైస్కూల్ హెచ్ఎం మాల కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేపడుతున్న ఆశావర్కర్లు

ఆశా వర్కర్ల నిరసన ధర్నా

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు ప్రభుత్వ అర్బన్ ప్రాథమిక వైద్యశాల ఎదుట నిరసన తెలియపరచిన ఆత్మకూరు ఆశా వర్కర్లు. కలిగిరి మండలం రావులకొల్లు గ్రామంలో ఆశా వర్కర్‌గా పనిచేస్తున్న విజయలక్ష్మిని రాజకీయ కక్షతో విధుల నుండి తొలగించారని వెంటనే ఆమెను విధులలోకి తీసుకోవాలని తెలుపుతూ సిఐటియు ఆధ్వర్యంలో నినాదాలు చేస్తూ మంగళవారం వైద్యశాల ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం ఈ విషయంపై వైద్యాధికారికి విజ్ఞప్తి పత్రం అందించారు. కార్యక్రమంలో సిఐటియు ఆత్మకూరు అధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య, కార్యదర్శి కొండమూరి హజరత్తయ్య, ఆశావర్కర్లు హాజరయ్యారు.

మద్యం బాటిళ్లు పట్టివేత

ప్రజాశక్తి-జలదంకి : అక్రమంగా తరలిస్తున్న మద్యం బాటిళ్లను ఎస్ఐ లతీ పున్నీసా తమ సిబ్బందితో కలిసి స్వాధీనం చేసుకున్నారు. జలదంకిలోని స్థానిక కెకెఆర్ కళ్యాణ మండపం సమీపంలో ఎం.కోటయ్య అనే వ్యక్తి 31 మద్యం బాటిళ్లను తరలిస్తుండగా వ్యక్తిని అదుపులోకి తీసుకొని మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అక్రమ మద్యం విలువ రూ.4650 గా నిర్ధారించారు. అక్రమ మద్యం తరలిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఎస్ఐ హెచ్చరించారు.

బట్టేపాడు విద్యార్థినులు ఎంపిక

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : నెల్లూరు ఎసి సుబ్బారెడ్డి స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల ఎంపికలో బట్టేపాడు జెడ్‌పి పాఠశాల విద్యార్థులు బాలికల విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరచి అండర్-17 విభాగంలో సిహెచ్.రాణి, అండర్-14 విభాగంలో ఎస్‌కె.హసీన రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరు అక్టోబర్‌లో విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ విభాగంలో ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను, పిడి వెంకటకృష్ణయ్యను ప్రధానోపాధ్యాయులు పెంచలయ్య అభినందించారు.

ఇద్దరు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-అనంతసాగరం : మండల కేంద్రంలోని జెడ్‌పి పాఠశాలలో మంగళవారం ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాల విద్యార్థులకు మండల స్థాయిలో చెకుముకి టాలెంట్ టెస్ట్ జరిగినట్లు ఎంఇఒ కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో సోమశిల ఉన్నత పాఠశాల విద్యార్థులు, శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఈ టాలెంట్ టెస్ట్‌లో గెలుపొందిన ఇద్దరికీ సంజీవ్‌నగర్ విశ్రాంతి ప్రధానోపాధ్యా యులు పాపిశెట్టి నరసింహులు సొంత నిధులతో బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయం భాండాగారి నారాయణ రావు, జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి వేము పెంచలయ్య, ఉపాధ్యాయులు, తదితరులున్నారు.

విరాళాలు సేకరణ

ప్రజాశక్తి-ఉదయగిరి: పుల్లాయపల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు విజయవాడ వరద బాధితుల సహాయార్థం రూ.5,267 గ్రామంలో విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా మంగళవారం ప్రధానోపాధ్యాయులు గాజులపల్లి సుబ్బారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల కృషిని ఉపాధ్యాయులు అభినందించి భవిష్యత్తులో ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు చేయాలని విద్యార్థులకు ఉపాధ్యాయులు సూచించారు. ఈ మొత్తానికి ఉపాధ్యా యులు మరికొంత జోడించి రూ.10వేలను సిఎం రిలీఫ్ ఫండ్‌కు జమ చేస్తామని తెలిపారు. బోడబండ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.కె.ఖాదర్ బాషా, ఉపాధ్యాయినులు ఆదిలక్ష్మి దేవి, ప్రశాంతకుమారి పాల్గొన్నారు.

ఎంఎల్ఎకు విరాళం అందజేత

విరాళం అందజేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-వింజమూరు : విజయవాడలో ఇటీవల జరిగిన వరదల వల్ల నిరాశ్రయులైన బాధితులకు సహాయంగా వింజమూరులోని అపస్మా సంస్థ ఆధ్వర్యంలో రూ.లక్షా 20వేలను ఉదయగిరి ఎంఎల్ఎ కాకర్ల సురేష్‌కు తుత్తూరు సిద్ధార్థ పాఠశాల కరస్పాండెంట్ కె.ఉదయశంకర్ రెడ్డి, నియోజకవర్గ అపస్మా ప్రెసిడెంట్ కె.వి.రత్నంలు అందజేశారు. ఈ మొత్తాన్ని నారా లోకేష్‌కు అందజేస్తామని ఎంఎల్ఎ తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులున్నారు.

వేమిరెడ్డి దంపతులకు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-ఉదయగిరి

పార్లమెంట్ ఫైనాన్స్ కమిటీ సభ్యులుగా నియమితులైన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డిలకు టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ జెడ్‌పి చైర్మన్ చెంచల బాబు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం నెల్లూరులోని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపామన్నారు. వేమిరెడ్డి సేవలను గుర్తించి ఈ పదవిని ఇచ్చినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకులు మంత్రి నారా లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో దుత్తలూరు మాజీ ఎంపిపి రవీంద్రబాబు, మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ రియాజ్, మాజీ జెడ్‌పిటిసి కలివెల జ్యోతి చంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవ చేయడానికే వచ్చాం..

- వేమిరెడ్డి దంపతులు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

ప్రజలకు మరింత చేరువై వారికి సేవ చేసుకునేందుకే తాము రాజకీయ పదవుల్లోకి వచ్చామని నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి స్పష్టం చేశారు. బుచ్చిరెడ్డిపాలెం పట్టణ పరిధిలోని వవ్వేరులో మంగళవారం జరిగిన ఎన్‌టిఆర్ పెన్షన్ భరోసాలో వారిరువురు పాల్గొని ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్లను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎంఎల్ఎ మాట్లాడుతూ గత ఎంఎల్ఎ లాగా అడ్డగోలు సంపాదన తమకు అవసరం లేదని అందుకు రాజకీయాల్లోకి రాలేదన్నారు. అక్రమ ఇసుక, గ్రావెల్ దందాలు చేయిస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారులను బెదిరించి భారీ మొత్తంలో అక్రమ సంపాదనకు అలవాటుపడ్డ మాజీ ఎంఎల్ఎ ప్రసన్నను నియోజకవర్గ ప్రజలు తిరస్కరిస్తున్నారని ఆమె వెల్లడించారు. పనులు చేయకముందే మళిదేవి డ్రెయిన్, మైపాడు నాలుగు వరుసల రహదారి కాంట్రాక్టర్ల వద్ద నుంచి వసూలు చేసిన మొత్తం ఎంతో వారితో చెప్పిస్తానన్నారు. తమ మంచితనాన్ని చేతగానితనంగా భావించవద్దని ఆమె సూచించారు. వైసిపి కరపత్రాన్ని అడ్డుపెట్టుకొని తమపై తప్పుడు వార్తలు రాయిస్తే ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. గత ఎంఎల్ఎ అవినీతి భరించలేక తమను 54వేలకు పైగా మెజారిటీ అందించారన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో అభివృద్ధికి ఆటంకం ఉండకూడదంటే వర్గ పోరును వీడి ఐకమత్యంతో అభివృద్ధికి నాయకులు పాటుపడాలని ఆయన తెలిపారు. కేంద్రం, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధికి నిధులు పుష్కలంగా మంజూరు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజామురళి, మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపిడిఒ నరసింహారావు, తహశీల్దారు అంబటి వెంకటేశ్వర్లు, పట్టణ కన్వీనర్ ఎం వి శేషయ్య, మండల కన్వీనర్ బత్తల హరికృష్ణ, శివప్రసాద్, సురా శ్రీనివాసులు రెడ్డి, జొన్నవాడ మాజీ చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు, గ్రామనాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పింఛన్లు ఇస్తున్న వేమిరెడ్డి దంపతులు

ఆరోపణలు రుజువు చేయాలి

మాట్లాడుతున్న వీరరఘు

ప్రజాశక్తి-బిట్రగుంట : టిడిపి నాయకులు తనపై చేసిన అవినీతి ఆరోపణలను రుజువు చేయాలని వైసిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు డిమాండ్ చేశారు. మంగళవారం బోగోలులోని వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు మాట్లాడుతూ తమ పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సెప్టెంబర్ 28వ తేదీన అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి లడ్డుపై ఏర్పడిన వివాదంపై విలేకరుల సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. దానికి కౌంటర్‌గా టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తనపై అనేక అవినీతి ఆరోపణలు చేశారని, తాను బహిరంగ చర్చకైనా, లేకుంటే విజయ గణపతి దేవస్థానంలో ప్రమాణం చేసేందుకు సిద్ధమని తెలిపారు. కార్యక్రమంలో మేకల శ్రీను, ఎకె సుందర్ రాజ్, నవాజ్, నాయబ్ రసూల్, మాచర్ల, రమణయ్య, వెంకయ్య, ప్రసాద్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడిగా సుభాని ఎంపిక

ప్రజాశక్తి-అనంతసాగరం

అక్టోబర్ 5వ తేదీ అంతర్జాతీయ దినోత్సవ సందర్భంగా ఇందూరు ప్రభాకర్‌రెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని యాకర్లపాడు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.కె.సుభాని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపికయ్యారు. 5న నెల్లూరులో పురస్కారం అందజేయనున్నారు.

ఉప ఖజానా కార్యాలయంలో తనిఖీలు

ప్రజాశక్తి-ఉదయగిరి : పట్టణంలోని ఉప ఖజానా కార్యాలయాన్ని జిల్లా ఖజానా అధికారి గంగాద్రి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. ఎస్‌టిఒ మమత, సీనియర్ అసిస్టెంట్ బొమ్మ తట్టు శ్రీహరి, జూనియర్ అసిస్టెంట్ కిషోర్, సిబ్బంది పాల్గొన్నారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE : GUDUR

H.M.O.P.No. 31 / 2021

Mocherla Sushma - Petitioner
Vs
Mocherla Siva Reddy - Respondent

Notice

To,
Mocherla Siva Reddy,
S/o **Sreenivasulu Reddy,** Door No.24-2-493, Opp: Krishna Agency, Opp: Kasturidevi School, Dargamitta, Nellore City, SPSR Nellore District.

పై నెంబరున పిటిషనరు మీ నుండి విడాకులు కోరుతూ పై తెలిపిన కోర్టులో మీపై పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే24-10-2024ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

వేళ్ళ ఉపేంద్ర రావు, బి.కాం., బి.ఎల్.,
పిటిషనరు తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **93471 06262**

రూ.40వేలు వితరణ

నగదు అందజేస్తున్న ట్రస్ట్ సభ్యులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల మృతి చెందిన నాలుగు కుటుంబాల సభ్యులకు శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, నిత్యాన్నదాత కంచి పరమేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి రూ.10వేల వంతున మొత్తం రూ.40 వేలు నగదును దాతృత్వం చేశారు. గత కొన్ని నెలలుగా ఆత్మకూరు పట్టణంలో మృతి చెందిన ప్రజలకు, వారి కర్మకాండల ప్రక్రియ కోసం మృతి చెందిన కుటుంబ సభ్యులకు చేస్తున్న రూ.10వేలు ఆర్థికసాయం నిర్విరామంగా కొనసాగుతుందని పరమేశ్వర్‌రెడ్డి తెలియజేశారు.

పంచాయతీరాజ్ ఎఇ బదిలీ

ప్రజాశక్తి-వరికుంటపాడు : వరికుంటపాడు పంచాయతీరాజ్ ఎఇగా విధులు నిర్వహిస్తున్న నంద కిషోర్ బదిలీల్లో భాగంగా కోవూరుకు మంగళవారం బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో కలిగిరి మండలం పంచాయతీ రాజ్ ఎఇగా విధులు నిర్వర్తిస్తున్న రవీంద్రాను ఇన్‌ఛార్జ్ ఎఇగా నియమిస్తున్నట్టు ఉత్తర్వులు అందాయి.

పలుచోట్ల 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని పొంగూరు గ్రామ సచివాలయంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి రామ్మోహన్ నిర్వహించారు. సాగులో ఉన్న మిరప పంటను పరిశీలించారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ, ఉద్యానవన పట్టు పరిశ్రమ శాఖ, వ్యవసాయ విస్తరణ అధికారి పెంచలయ్య, వెటర్నరీ అసిస్టెంట్లు, టిడిపి నాయకులు ఏలూరు రమణయ్య, శివ ప్రసాద్, రామచంద్రయ్య, వైసిపి నాయకులు ఉర్లగంటి శ్రీనివాసులు రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : మండలం పరిధిలోని వరిపంట వేసిన రైతులకు మండల వ్యవసాయ అధికారి ఆంజనేయ నాయక్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంగళవారం మండల పరిధిలోని ఉదయగిరి కొండయ్యపాలెం రైతు సేవా కేంద్రాలను మండల వ్యవసాయ శాఖ అధికారి ఆంజనేయులు నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పొలం పిలుస్తుందిలో పాల్గొని రైతులకు వరి పంటలో సాగు చేయాల్సిన యాజమాన్య పద్ధతులను వివరించారు. కార్యక్రమంలో రైతులు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని సోమశిల గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో మంగళవారం వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ శివన్నారాయణ, డాక్టర్ కిరణ్‌కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా శివన్నారాయణ, డాక్టర్ కిరణ్‌కుమార్ రెడ్డి, వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి టిడిపి సీనియర్ నాయకులు యోగు పెంచలయ్య, మాజీ సర్పంచ్ కటారి నారాయణ, స్థానిక టిడిపి నాయకులు కొప్పల నరసింహులు, పోకల శ్రీనివాసులు రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని తూర్పు బోయమడుగుల, గువ్వాడి గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రవికుమార్, అనుబంధ శాఖల సిబ్బంది రైతులతో కలిసి పలు పంటలను పరిశీలించి పురుగులు, తెగుళ్ల యాజమాన్యంపై వివరించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ సిబ్బంది హజరత్తయ్య, వ్యవసాయ సహాయకులు పవన్ కుమార్, ఆదిత్య, పశుసంవర్ధక శాఖ సహాయకులు బాబురావు, మస్తాన్, రైతులు పాల్గొన్నారు.

పింఛను అందజేస్తున్న ఎంపిపి వేణుగోపాల్‌రెడ్డి

సామాజిక పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్ : మండలంలోని ఎడవల్లి గ్రామంలో ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచనలతో 100శాతం పూర్తి చేయాలనే లక్ష్యంతో ఉదయం 6 గంటల నుంచే సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికి తిరిగి పింఛన్లు ఇచ్చినట్లు తెలిపారు. విఆర్‌ఒ కృష్ణయ్య, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలో ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పింఛన్లను గ్రామ సచివాలయ సిబ్బంది స్థానిక నాయకులతో కలసి పంపిణీ చేశారు. సన్నువారిపల్లి గ్రామంలో సచివాలయ సిబ్బంది పవన్, టిడిపి నాయకులతో కలసి ఉదయం 6గంటలకే ఇంటింటికి వెళ్లి పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు దుద్దుగుంట రామకృష్ణారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, రవీంద్రబాబు పాల్గొన్నారు.

Before The Honourable Deputy Registrar of Chits at Ongole
(Application for reference of a Dispute)
Dispute No. 73 of 2024

M/s. Sri Sai Anjana Chit Funds India Pvt., Ltd., Branch at Ongole, Rep.by its Foreman / Branch Manager, Ongole. ... Disputant.
Versus
1. **Konda Murali Mohan** and 5 Others ... Opponents.

Notice

To,
Opp-1. **Konda Murali Mohan,** S/o **Somaiah,** Occ: SGT M.P.P.School, Pottipalli Village, Kondapuram Mandal, SPSR Nellore District. Resident at D.No.1-4-5, Darbalavari street, Kavali (Post), Kavali, SPSR Nellore District-524201.
Opp-3. **Rachagiri Kanaka Rao,** S/o **Malakondaiah,** Occ: School Assistant (Mathematics) Z.P High School, Utukuru, Vinjamur Mandal, SPSR Nellore District. Resident at D.No.5-5-46, Thummala Vari Street, Kavali-524201, SPSR Nellore District.
Opponent:4 **Konda Sandya Rani,** W/o. **Murali Mohan,** Occ: House wife, Resident D.No.1-4-5, Darbalavari Street, Kavali (Post), Kavali SPSR Nellore District-524201.
Opp-6. **Nandigam Lakshmi,** D/o **Madhava Rajan,** Occupation: SGT, M.P.P.School, Pamuguntapalem, Village, Kavali Mandal, Resident at D.No. 8-24-27-1, Gollamudi Vari Street, Kavali-524201,SPSR Nellore District.

Whereas the above named disputant has instituted a claim for Rs.5,48,291/-(Rupees Five Lakhs Forty Eight Thousand Two Hundred and Ninety One Only) against you. You are hereby summoned/ noticed to appear in this tribunal (Deputy Registrar of chits) in person on **22-10-2024** at the office of Deputy Registrar of Chits, O/o. District Registrar Office, Door No.2-398/25, K.P.R Plaza, Old Guntur Road, Ongole, Prakasam District at 11.00 AM in the morning, to answer the claim, and you are directed to produce on that day all the documents upon which you are intend to rely in support of your defence. Take notice that, in default of your appearance on the above day before mentioned, the claim will be heard and determined in your absence.

Kaki Nagaraju, B.A., LL.B.,
Advocate for the Disputant,
Nellore, Cell: **96406 49847**

మహారాజశ్రీ గూడూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టులో
O.S.No.114 of 2023

Andhra Pragathi Grameena Bank, Podalakuru Branch (Rep.by its Branch Manager) ...వాది
Vs
1. Sannapareddy Jyothi & another ...ప్రతివాదులు

To
Sannapareddy Jyothi (D1), W/o. Venkata Ramana Reddy, R/o. Gandavaram Village, Kodavaluru Mandal, S.P.S.Nellore Dist.

దావా నోటీసు

పై నెంబరు దావాలో పరిహారం లోను రికవరీ నిమిత్తం వాది మీమీద దావ దాఖలు చేసి వున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తము తే.29-10-2024 దికి వాయిదా వేసి వున్నారు. కావున వాయిదా రోజు ఉదయము 10.30 గంటలకు మీరు స్వతహాగాగాని, సంపూర్ణముగా సంజాయిషి పొందిన అన్ని ప్రశ్నలకు ఉత్తరములు చెప్పగూడిన ప్లీడరుద్వారాగాని పై కోర్టులో హాజరై ఆక్షేపణలు వున్నా యెడల తెలుపుకోవచ్చును. లేనియెడల పై విషయము మీ పరోక్షములో తీర్మానించబడును.

చిల్లకూరు రఘునాదరెడ్డి
వాది తరపు న్యాయవాది

పింఛన్ అందజేస్తున్న దృశ్యం

పలుచోట్ల పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి-కోవూరు :రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లను కోవూరు పంచాయతీ పరిధిలోని నందలగుంటలో కోవూరు మాజీ జెడ్పిటిసి సభ్యులు చేజర్ల వెంకటేశ్వ రరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే మొదటిసారిగా వృద్ధులు,వితంతువులు, వికలాంగులను ప్రభుత్వం తరపునుంచి ఆదుకోవాలని ఆలోచన చేసి వారికోసం నాడు ముఖ్యమం త్రిగా ఉన్న నందమూరి తారక రామారావు 30 రూపాయలతో ప్రవేశపెట్టిన పింఛన్లు ఈరోజు దేశమంతా అమలవ ుతున్నాయి. కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తమ సొంత నిధులతో మహిళలకు స్క్రీనింగ్ పరీక్షలు చేయుటకు ఒక బస్సు ను ఏర్పాటు చేశారు. ఆ బస్సులో నిపుణులైన వైద్యులు పర్యవేక్షణలో మహిళలకు ఉచితంగా కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేస్తున్నారు. ఈ అవకాశాన్ని మహిళలు అందరూ వినియోగించుకోవాలి. ఖరీదైన కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ఉచితంగా చేయిస్తున్న వేమిరెడ్డి ప్రభాకర రెడ్డికి,ప్రశాంతి రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమ ంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పంతంగి రాము, ఇంటూరు విజయ్, ఇందు పురు మురళీకృష్ణ రెడ్డి, గొర్రెపాటి నరసిం హ,సాయి రోశయ్య, అగ్గి మురళీ తదితరులు పాల్గొన్నారు.

దొమ్మరపాళెం, సాయిబాబా మందిరం ప్రాంతాల్లో పింఛన్ల పంపిణీ చేశారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది కుసుమలత, టిడిపి నాయకులు నాటకరాణి వెంకట్ పాల్గొన్నారు.

విచారణ సక్రమంగా జరపాలి

ప్రజాశక్తి, కలిగిరి :విచారణలో అవకతవకలు జరగకుండా విచారణ జరపాలని యూనియన్ నాయకులు డిఎంహెచ్ఓ తోపులాట జరిగిందని. ఈ సందర్భంగా గ్రామంలో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడిందని. యూనియన్ నాయకులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. డిఎంహెచ్ఓతో వచ్చిన విచారణ అధికారులు ఇంటింటికి వెళ్లి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ పెంచలయ్య మాట్లాడుతూ, రావులకొల్లు గ్రామంలో ఆశా వర్కర్ పందిటి విజయమ్మపై వచ్చిన ఆరోపణ లను విచారణ జరిపేందుకు రావడం జరిగిందన్నారు. గతంలో కూడా విచారణ జరిగిందని, కలెక్టర్ ఆదేశాల మేరకు మరోసారి విచారణకు రావడం జరిగిందని తెలిపారు. ఈ విచారణకు సంబంధించిన నివేదికను కలెక్టర్‌కు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఆ నివేదిక ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రావుల కొల్లు గ్రామ సర్పంచ్ వెంగప నాయుడు ఫిర్యాదు మేరకు విచారణ జరపడం జరిగిందన్నారు. గ్రామంలో తూతూ మంత్రంగా విచారణ జరిపారని, గతంలో కూడా ఇదే విధంగా విచారణ జరిగిందని ఆశ వర్కర్ యూనియన్ నాయకులు ఖండించారు. ఆశా వర్కర్ విజయకు న్యాయం జరిగే వరకూ విధులను బహిష్కరిస్తామని యూనియన్ నాయకులు తెలియజేశారు. కార్యక్రమంలో ఆశా వర్కర్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కంచుపాటి విజయలక్ష్మీ, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు పందిటి అంబేద్కర్ మాదిగ, ఆశా వర్కర్ యూనియన్ జిల్లా కోశాధికారి ఎస్ మధుసూధనమ్మ, కలిగిరి, వింజమూరు మండలాల ఆశా వర్కర్ యూనియన్ అధ్యక్షులు మేరీ, పి.అరుణ,ఎంఎస్పీ మండల ఇన్‌ఛార్జి గోచిపాతల ఆనంద్ రావు,ఎస్ కే గౌషియా, తదితరులు పాల్గొన్నారు.

బదిలీలపై కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్

ప్రజాశక్తి -తోటపల్లిగూడూరు

బదిలీలపై సాక్షాత్తు కలెక్టర్ జారీ చేసిన ఆదేశాలను బేఖాతర్ చేస్తూ కొందరు ఉద్యోగులు డిప్యూటేషన్ బాట పడుతున్నారు. ఉద్యోగుల బదిలీల ప్రక్రియలో ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం కలెక్టర్ ఆనంద్ రాజకీయ పైరవీలకు, ఒత్తిళ్లకు ఏ మాత్రమూ తలొగ్గ కుండా అత్యంత పారదర్శకంగా బదిలీల ప్రక్రియ చేపట్టిన విషయం తెలిసిందే. దాంతో అధిక శాతం ఉద్యో గు లు ఢీలా పడ్డారు. కొందరు మాత్రం డిప్యూటేషన్ బాట పట్టారు. మిగిలిన ప్రభుత్వ శాఖల ఉద్యోగుల గురించి అటుంచితే, ప్రత్యేకించి రెవెన్యూ శాఖలో మాత్రం డిప్యూటేషన్ల కోసం అటు అధికారులు, ఇటు ప్రజా ప్రతినిధుల వద్దకు క్యూ కడుతున్నారు. జిల్లా వ్యాప్తం గా 750 మంది వరకు విఆర్వోలుండగా, వీరిలో 30-40 శాతం వీఆర్వోలు డిప్యూటేషన్ల కోసం ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నట్లు వినికిడి. ఈ మేరకు కొందరు విఆ ర్వోలు నెల్లూరు ఆర్డీఓ ఆఫీస్, మరి కొందరు ఎమ్మెల్యేల కార్యాలయాల

చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఒకవే ళ రెవెన్యూ శాఖ అధికారులు గానీ, ప్రజాప్రతినిధులు గానీ విఆర్వోఓలకు డిప్యూటేషన్ అవకాశం కల్పిస్తే అసలు బదిలీల ప్రక్రియకు అర్థం ఏముంటుంది ? అనే ప్రశ్న తలెత్తుతుంది. అంతేకాకుండా కలెక్టర్ ఆనంద్ రాజ కీయ పైరవీలు, వత్తిళ్లకు లొంగకుండా ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు బదిలీల ప్రక్రియను పక్కగా అమలు చేసి ప్రయోజనం ఏమిటి ? అనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. అంతేకాక సాక్షాత్తు కలెక్ట ర్ అదేశాలనే బేఖాతర్ చేసినట్లు అవుతుందనేది నిర్వివాదాంశం. ఇక్కడ నివ్వెరపోయే మరో అంశం ఏమిటం టే కలెక్టర్ బదిలీ చేసి 24 గంటలు కాకుండానే ఓ విఆ ర్వో డిప్యూటేషన్ పై తిరిగి రావడం ఒకటైతే..కలెక్టర్ త నను ఏ మండలం నుంచి బదిలీ చేశారో అదే మండ లానికి తిరిగి రావడమే కాకుండా అదే పంచాయతీలో మ ళ్లీ జాయిన్ కావడం. ఒకవేళ ఆరోగ్య సంబంధిత సమ స్యలు ఎదుర్కొనే వారు అంటే డయాల్సిస్ రోగులు, లేదా గుండె జబ్బులతో దీర్ఘ కాలంగా బాధపడుతున్న వారు, లేదా ఉద్యోగులైన భార్యా భర్తలు(స్పౌజ్) డిప్యూటే షన్ కోరితే ఒక అర్థం ఉంటుంది. ప్రస్తుతం డి ప్యూటేషన్ల కోసం పైరవీలు చేస్తున్న వారిలో అలాంటి వారు లేకపోవడం గమనార్హం. ఏదేమైనా బదిలీలు చే స్తూ కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలను బేఖాతర్ చేస్తూ డిప్యూటేషన్ల కోసం పాకులాడుతున్న విఆర్వోల గురిం చి జిల్లాలో చర్చనీయాంశమైంది.

గేమ్స్‌లో అదాని స్కూల్ విజయ కేతనం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

స్కూల్ గేమ్స్ లో ఫెడరేషన్ (ఎస్‌జిఎఫ్) లో అదాని స్కూల్ విద్యా ర్థులు విజయదుందుభి మోగించారు. వివరాలు ఇలా వున్నాయి. అదాని వరల్డ్ స్కూల్ వి ద్యార్థులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 2024-25 లో నిర్వ హించిన క్రీడల్లో విజయ దుందుభి మోగించారని పాఠ శాల ప్రధానోపాధ్యాయులు సత్యనారా యణ సిరియాల మంగళవారం వె ల్లడించారు. నెల్లూరు జిల్లా ఏసీ సు బ్బారెడ్డి స్టేడియం లో నిర్వహించిన జిల్లా స్థాయి రైఫైల్ షూటింగ్ పోటీల లో తమ స్కూల్ కి చెందిన 7 గురు విద్యార్థులు టీ.వీ.ఎస్. సాకేత్, పి. జ్యోతిరదిత్య, సి.వి. ఎస్. షేక్ మీర్, బి. శ్రీకర్, ఎం.వి. సుజల్ నిశాంత్ ఆయుష్ ఠాకూర్ రాష్ట్ర స్థాయి రైఫైల్ షూ టింగ్ పోటీ లకు అర్హత సాధించారని తెలిపారు. జిల్లా

విద్యార్థులతో ఉపాధ్యాయులు

స్థాయి అండర్ -14 తైక్వాండ్ సెలక్షన్ పోటీల లో తమ పాఠశాల విద్యార్థిని లాస్య ప్రియ జిల్లా స్థాయి లో ప్రథమ స్థా నంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీల కు అర్హత సాధించిందని హెచ్.ఎం సత్యనారాయణ తెలిపారు. అదాని వరల్డ్ పాఠశాలలో విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థులలో క్రీడా నైపు ణ్యం పెంచడంతో పాటు శారీరక, మానసిక బలాన్ని నింపుతున్నట్లు చెప్పారు. నైపుణ్యత కలిగిన శిక్షకుల శిక్షణతో రాష్ట్ర స్థాయి లోనే కాకుండా జాతీయ స్థాయిలో కూడా తమ పాఠశాల విద్యార్థులు రాణించాలన్నదే లక్ష్యమని తెలి యజేశారు. అదాని పాఠశాల విద్యా ర్థులు చదువుతో పాటుగా , క్రీడల్లో కూడా అద్భుత విజయాలు సాధిం చడం గర్వంగా ఉందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల క్రీడా ఉపా ధ్యాయులకు, పాఠశాల ఉపాధ్యాయని, ఉపాధ్యాయులకు సహోపాధ్యాయ సిబ్బందికి హెచ్.ఎం. సత్య నారాయణ అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో అకాడమిక్ హెడ్ రాబిన్, కో ఆర్డినేటర్‌లు సుమన్, దేవకీ, ఉష తదితరులు పాల్గొన్నారు.

విత్తనశుద్ధితో నాణ్యమైన పంట

పజాశక్తి-తోటపల్లిగూడూరు

విత్తనశుద్ధితో నాణ్యమైన పంట దిగుబడి అవుతుందని మండల వ్య వసాయాధికారి వివి శిరీష రాణి పేర్కొ న్నారు. మంగళవారం మండలంలోని వరిగొండ పంచాయతీలోని రైతు సేవ కేంద్రాలలో "పొలం పిలుస్తుంది" కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి సాగులో తక్కువ పె ట్టుబడితో అధిక దిగుబడులను సా ధించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. వ్యవసాయా న్ని లాభసాటిగా మార్చుకోవా

అవగాహన కల్పిస్తున్న అధికారి

లంటే రైతులు తప్పని సరిగా విత్తన శుద్ధి చేయాలని సూచించా రు. ఈ నేపథ్యంలో రబీకి సమాయత్తమయ్యే రైతులు విత్తన శుద్ధి త ప్పక చేసు కోవాలని సూచిం చారు. పచ్చి రొట్ట ఎరువుల విని యో గం గురించి, రసాయన ఎరువుల వాడకం , సేంద్రియ ఎరువుల వాడకం మొదలగు అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులతో కలిసి పచ్చి రొట్టె విత్తనాలు చల్లిన పొలాన్ని సందర్శించా రు. కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ శాఖలైన మత్స్యశాఖ, పశు సంవర్ధక శాఖ, మార్కెటింగ్ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, ఏఈ ఓ ప్రసన్న, వీఏఏ సుమంత్ పాల్గొన్నారు.

విజేతలకు అభినందనలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

జనవిజ్ఞాన వేదిక నిర్వహించిన చెకుముకి మండల స్థాయి పరీక్షలో విజేతలకు అభినందనలు తెలిపారు. వివరాల మేరకు.. మంగవారం మండలంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ఎన్.పి.సి ఉదయభాస్కరరావు ఆధ్వర్యంలో చెకుముకి టాలెంట్ టెస్ట్ జరిగింది. ఈ పరీక్షలో తోటపల్లిగూడూరు జిల్లా పరిష త్ హై స్కూల్ విద్యార్థులు సీ.హెచ్ విజ్ఞ జోషిక, ఎం. పూజిత, సిహెచ్. సాయి రిషిక విజేతలుగా నిలిచారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రియాజ్ పిల్లలను ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. మండల స్థాయిలో విజేత లుగా నిలిచిన విద్యార్థులకు ఈ నెల 25వ తేదీన జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న పరీక్షకు హాజరు కావాల్సి ఉందని, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ఉదయ భాస్కర్ రావు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సి హెచ్. శ్రీనివాసు లు, రాధాకృష్ణ, మస్తాన్నయ్య, సుందర్ రాజా పాల్గొన్నారు.

శంకుస్థాపన కార్యక్రమంలో వేమిరెడ్డి దంపతులు

అభివృద్ధి పనుల్లో వేమిరెడ్డి దంపతులు

ప్రజాశక్తి-కోవూరు

మానవుని చివరి మజిలీ అయిన శ్మశాన వాటికను అందరూ ఆకట్టుకునే రీతిలో అభివృద్ధి పరిచిన కైలాస భూమి అభివృద్ధి కమిటీని ప్రత్యేకంగా అభినందిస్తున్నామని పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు తెలిపారు. కోవూరులో ఉన్న కైలాస భూమిలో మంగళవారం వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాతల సహకారంతో ఈ కైలాస భూమిని ఒక క్షేత్రంగా తీర్చిదిద్దడమే కాకుండా అందరినీ ఆకర్షించే విధంగా దీనిని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమం చేపట్టిన నిర్వాహకులను దాతలను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. గతంలో ఈ శ్మశాన వాటికకు పార్థివదేహం తీసుకురావాలంటే అనేక ఇబ్బందులు పడేవారని, అటువంటి వాటికి చెక్ పెట్టి ఈ భూమిని తీర్చిదిద్దడం ఇతరులకు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ సందర్భంగా కోవూరుకు చెందిన బండి సుధాకర్‌రెడ్డి శైలజ దంపతులు 15 లక్షలతో నిర్మించిన పార్థివదేహ వసతి నిలయాన్ని.. అదేవిధంగా గోగుల రమణయ్య జ్ఞాపకార్థం వారి కోచూరి ప్రదీప్ 15 లక్షలతో నిర్మించిన ముఖద్వార మండపాన్ని అదేవిధంగా కైలాస భూమిలో వెంకట వర ప్రసాద్, ఉమామహేశ్వరరావులు చొరవ తీసుకుని సత్య హరిశ్చంద్ర విగ్రహ నిర్మాణానికి కృషి చేసిన వారిని. అభినందించారు. అదేవిధంగా 10 లక్షల వ్యయంతో దేవాంగ సంక్షేమ సంఘం నిర్మించిన మృత్యుంజయ స్థూపాన్ని కూడా వారు ప్రారంభించారు. వీటితో పాటు క్షవరకాల, వంట గదిని కూడా శుకుస్థాపన చేశారు.. కైలాస భూమి. నిర్వాహక కమిటీ సభ్యులు జి. అశోక్‌కుమార్, డి. సురేష్‌రెడ్డి జి, చక్రవర్తి, ఓ హరి, ఎస్‌కె బాబు, మధుసూదన్‌రావు, తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు సర్పంచ్ వై. విజయ, ఎంపీపీ టి పార్వతి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు తిరుమూరు అశోక్‌రెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

'బందెల' అరెస్ట్ అక్రమం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలపై జరుగుతున్న అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్, కార్యకర్త అరెస్ట్ అక్రమమని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు జానకి ప్రసాద్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మంగళవా రం మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలపై రాష్ట్రంలో జరుగుతున్న అత్యాచారాలకు వ్యతిరేకంగా మదనపల్లిలో బహుజన సమాజ్ పార్టీ నిర్వహించిన ని రసన ప్రదర్శన ను అడ్డుకున్న పోలీసులు బహుజ న స మాజ్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షు లు బందెల గౌతమ్ కుమార్, కొంతమంది బీఎస్పీ కార్యకర్తల ను అదుపు లోకి తీసుకొని కేసులు బనా యించి నారన్నారు. ఈ చ ర్యను బ హుజన్ సమాజ్ పార్టీ తీవ్రం గా ఖం డిస్తుంద ని తెలిపారు.